**ఆంధ్రప్రదేశ్ హైకోర్టు: అమరావతి**

**గౌరవనీయులైన MR జస్టిస్ ప్రశాంత కుమార్ మిశ్రా, ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులైన MR జస్టిస్ నైనాల జయసూర్య**

**రిట్ అప్పీల్ నెం. 390 ఆఫ 2023**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, ప్రిన్సిపాల్ సెక్రెటరీ ద్వారా అటవీ శాఖ, సెక్రెటరీయెట్, వెలగపూడి, గుంటూరు జిల్లా మరియు ఇతరులు ప్రాతినిధ్యం. ... పిటిషనర్

వెర్సెస్

మల్లవరపు కేశవ రాయ శర్మ తండ్రి లేట్ అచ్యుతారావు, వయస్సు సం.లు, Occ: అగ్రికల్చరర్, డోర్. నెం.23 ఎ-6-62, శంకరమేటం వీధి, ఆర్. ఆర్. పేట, ఏలూరు టౌన్, పచ్చిమ గోదావరి జిల్లా మరియు ఇతరులు. ...
రెస్పాండెంట్స్

**<u>తీర్పు (ఓరల్ ) తేది :14-04-2023</u>**

(ప్రశాంత్ కుమార్ మిశ్రా, సి. జె)

1. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ, లెటర్స్ పేటెంట్ లోని క్లాజ్ 15 క్రింద 28-09-2022 తేది నాటి W.P.No.24405 ఆఫ్ 2020 లో గౌరవనీయ సింగిల్ జడ్జ్ రెస్పాండెంట్లను రెవెన్యూ అధికారుల మద్దతు మరియు సహకారంతో విచారణ నిర్వహించడం ద్వారా విషయాన్ని పునః పరిశీలించాలి అని ఉత్తర్వులు జారీ చేస్తూ ఇచ్చిన రిట్ తీర్పుని సవాలు చేస్తూ ఈ రిట్ అప్పీలును వేశారు.

2. రిట్ పిటీషనర్లు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం ఇచ్చిన సోమవరం అటవీ బ్లాక్ లో తిరువూరు తాలూకా, కృష్ణా జిల్లాలో నున్న 1132 ఎకరాలలో కొంత భూభాగాన్ని

తొలగించడానికి ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్, నెల్లూరు యొక్క ది.28.03.1974 నాటి ఆర్డర్ ఆర్. సి. నెం.935/72బి ని అమలు చేయాలని ఈ కోర్టును ఆశ్రయించారని కోరుతున్నారు. కృష్ణ జిల్లా తిరువూరు తాలూకా లో 1132 ఏకరాలతో కూడిన సోమవరం ఫారెస్ట్ బ్లాక్ నుండి ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం, 1967 లోని సెక్షన్ 10 (సంక్షిప్తంగా 1967 చట్టం) క్రింద ఈ ఉత్తర్వు ఇవ్వబడింది. G.O.Ms.No.1489, F&A (అడవులు III) లో 1967 చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం ఈ ప్రాంతం నోటీఫై చేయబడిందని గమనించారు. డిపార్టుమెంట్ 13-08-1969, తేది: 04-09-1969 నాటి ఎ.పి. గెజిట్లో ప్రచురించబడింది. 1967 చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం ప్రకటనకు ఎటువంటి అభ్యంతరం రానప్పటికీ, 08-11-1973 న జరిపిన విచారణలో, సోమవరం కర్ణం, ప్రతిపాదిత బ్లాక్ లో చేర్చబడిన సోమవరంలోని సర్వే నెం.558 లోని ఆ భాగాన్ని పట్టా భూమిగా రిట్ పిటీషనర్ల పేరిట నమోదై ఉంది, మరియు దానిని బ్లాక్ నుండి తీసివేయాలని సాక్ష్యం చెప్పారు. విచారణకు హాజరైన ఖమ్మం జిల్లా అటవీశాఖ అధికారి ఈ అంశాన్ని కూలంకషంగా పరిశీలించి నివేదిక పంపేందుకు అంగీకరించినా, దానిని ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి నెల్లూరుకు సమర్పించలేదు. ఆ తర్వాత సోమవరం బ్లాక్ లోని సర్వే నెం. 558 భూమి రికార్డు ఆధార సాక్ష్యం ప్రకారం పట్టా భూమి అని, కానీ ఫారెస్ట్ బ్లాక్ లో చేర్చారని, పట్టా భూమిని ఫారెస్ట్ బ్లాక్ లో ఎలా చేర్చవచ్చనే దానికి న్యాయపరంగా ఎటువంటి కారణాలు లేవు అని ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఆదేశించారు. రికార్డు లో సర్వే నెం.558 పట్టా భూమి అని చాలా స్పష్టంగా ఉందని ప్రత్యేకంగా గమనించి, కాబట్టి అది బ్లాక్ నుండి తొలగించాలి అన్నారు. ఈ ఉత్తర్వులు అమలు కానందున, రిట్ పిటిషన్ ను వేశారు. ఈ అంశాన్ని రెవెన్యూ అధికారుల మద్దతు మరియు సహకారంతో విచారణ నిర్వహించి మళ్ళీ పరశీలించి అవసరమైతే సంబంధిత పార్టీలను, ఈ పిటిషనర్ తో సహ విని సంబంధిత భూమి అటవీ భూమి, పట్టా భూమి ఏదైన ఇతర భూమియా అనేది తేల్చాలని గౌరవనీయ సింగల్ జడ్జ్ గారు రెస్పాండెంట్ కు ఆదేశాలిచ్చారు. ది.28.03.1974 నాటి ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ప్రొసిడింగ్ ల ప్రకారం కృష్ణా జిల్లా తిరువూరు తాలూకా కృష్ణ జిల్లాలోని 1132 ఎకరాల సోమవరం బ్లాక్ లో ఉన్న సబ్జెక్టు భూమి మరియు సర్వే నెం. 558 భూమితో సహ అటవీ మరియు రెవెన్యూ అధికారులు సంయుక్తముగా తనిఖీ చేయాలని కూడా ఆదేశించారు. సర్వే నెం.558 లో భూమి

యొక్క స్వభావాన్ని నిర్ధారించాలని అది పట్టా భూమి అయితే (అటవీ భూమి కానట్లయితే) దానిని సోమవరం బ్లాక్ నుండి చట్టంలోని సెక్షన్ 15 క్రింద డ్రాఫ్ట్ నోటిఫికేషన్ తయారు చేసేటప్పుడు తొలగించాలని మరియు నాలుగు నెలల వ్యవదిలో మొత్తం కసరత్తును పూర్తి చేయాలని ఆదేశించారు.

3. మేము అడవులకు సంబందించిన ప్రభుత్వ ప్లీడర్ ను విన్నాము మరియు రికార్డులో ఉన్న విషయాలను పరిశీలించాము.

4. అప్పీల్ యొక్క మెటీరీయల్ పేపర్లలో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసు కార్యాలయం, కృష్ణ డివిజన్, విజయవాడ, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్, నెల్లూరు ఆమోదించిన అవార్డును అమలు చేయాలని కోరుతూ ఆర్. సి. నెం.935/72బి, తేది: 28-03-1974 మరియు 1967 చట్టంలోని సెక్షన్ 15 క్రింద డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రతిపాదనను అలాగే ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ 1980లోని సెక్షన్ 2 క్రింద ప్రతిపాదనను వెంటనే సమర్పించమని ఆఫీసు నోట్ ఆర్. సి. నెం.2474/1995-వి6 ఉన్నాయి. 1967 చట్టంలోని సెక్షన్ ప్రకారం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రతిపాదనను సమర్పించాలని డివిజనల్ ఫారెస్ట్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, రాజమండ్రి సర్కిల్ మరియు ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫిసర్, విజయవాడ డివిజనల్ ఫారెస్ట్ ఆఫిసర్, క్రిష్ణ డివిజన్, విజయవాడను డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రతిపాదన 1967 Act క్రింద సంబంధిత సెక్షన్ క్రింద సబ్మిట్ చెయ్యాలని, కానీ ఫారెస్ట్ రేంజ్ ఆఫిసర్, నూజివీడు అది సబ్మిట్ చెయ్యలేదని కూడ పైన చెప్పబడిన ఆఫీస్ నోట్ లో కనపడుతుంది. అదే నోట్ మళ్ళీ ఫారెస్ట్ రేంజ్ ఆఫిసర్, నూజివీడుకు 15.12.2017 వైడ్ ఆఫిస్ నోట్ ఆర్.సి.నెం. 2474/1995-వి6 గా పంపారు.

5. దీని ప్రకారం, అటవీ శాఖ తనంతట తానే ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్, నెల్లూరు యొక్క ది. 28.03.1974 వ తేది అవార్డును అమలు చేయాలని కోరుతుంది, 1974 తర్వాత ఏ ప్రొసిడింగ్స్ లోను ఫారెస్ట్ డిపార్టుమెంట్ ఈ అవార్డును సవాలు చేయలేదు. 28.03.1974 నాటి అవార్డును

అమలు చేయాలని అటవీ శాఖ కోరుతున్నప్పుడు, స్పష్టమైన సరిహద్దు కోసం సబ్జెక్టు భూమిని వర్గీకరించడానికి విచారణ జరపాలని తర్వాత అటవీ భూమి, పట్టా భూమి, పార్టీల వాదనలు విన్న తర్వాత మరియు ఉమ్మడి పరిశీలన జరిపి, ఆ భూమి పట్టా భూమి అని తేలితే, 1967 చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను తయారు చేయడానికి సోమవరం బ్లాక్ నుండి తీసెయ్యాలని ఇచ్చిన సింగిల్ జడ్జి జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకంగా అప్పీలు ఎలా వేస్తారు అనేది చిత్రంగా వుంది.

6. జాప్యం మరియు నిర్లక్ష్యం గురించి అప్పీలుదారుల వాదనల విషయానికొస్తే, 2013 మరియు 2017 సంవత్సరాలలో కమ్యూనికేషన్స్/ఆఫీస్ నోట్స్ జారీ చేయడం ద్వారా డిపార్టుమెంట్ 28.03.1974 నాటి అవార్డును అమలు చేయాలని కోరుతున్నప్పుడు పై అధికారి, అంటే డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, కృష్ణా డివిజన్ ద్వారా జారీ చేయబడిన సమాచారాలను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, నూజివీడు అమలు చేస్తారని రిట్ పిటిషనర్లు ఆశతో ఉండి ఉండాలి. అయినప్పటికీ, అదే శ్రద్ధ వహించనప్పుడు రిట్ పిటిషన్ వేసినప్పుడు ఇది ఆలస్యం మరియు నిర్లక్ష్యం వల్ల అప్పీలుదారులు నష్టపోయారని చెప్పలేము. ఏది ఏమైనప్పటికీ, గౌరవనీయ సింగిల్ జడ్జి తాజా విచారణకు ఆదేశించారు.

7. కాబట్టి అప్పీలు నిరాధార అంశముల వల్ల విఫలమౌతుంది మరియు తదనుగుణంగా, కొట్టివేయబడింది. 1967 చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం తుది నోటిఫికేషన్ జారీ చేయడానికి ముందు అనుసరించాల్సిన విధానాన్ని సంబంధిత అధికార యంత్రాంగం తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ఖర్చులకు సంబంధించిన ఆర్డర్ లేదు. పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు, ఏవైనా ఉంటే అవి మూసివేయబడతాయి.

Sd/- Sd/-

ప్రశాంత్ కుమార్ మిశ్రా CJ MRR సైనాల జయసూర్య J